తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
5 మార్చి 2026
పేజీలు - 8



# మా భూములను మా నుండి దూరం చేయొద్దు

- ఆర్డిఓకు వినతి పత్రం అందజేసిన రైతులు

**శాయంపేట , మార్చి 4 (జనం సాక్షి) :** శాయంపేట మండలం, కొత్తగట్టు సింగారం శివారులో టోల్ గేట్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులు మా భూములను రక్షించండి అంటూ ఆర్డీవో కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు మాట్లాడుతూ శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామ శివారులో మాకు ఉన్నటువంటి సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాం. మా భూమిలో ఫోర్ లైన్ మరియు టోల్ గేట్ నిర్మాణం చేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. నిర్మాణాలు చేస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయి, భూమిని నమ్ముకుని బ్రతికే మాకు ఎటువంటి ఆధారం లేకుండా పోతుంది, అదేవిధంగా మాకు ఉన్న భూమిలో ఒక్కొక్క రూపాయి దాచుకొని ఎంతో కష్టపడి ఇంటి నిర్మాణం కూడా చేసు కున్నాము ఇప్పుడు మా కష్టాన్ని నేలపాలు చేస్తామని ,నీడ లేకుండా కూల్చేస్తామని నేషనల్ హైవే అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అలా జరిగితే మాకు చావు తప్ప వేరే మార్గం లేదు అని అంటున్నారు. తక్షణమే మా భూములలో టోల్ గేట్ నిర్మాణాన్ని పునరాలోచించి, శాయంపేట మండలం లో ప్రధాన రహదారి గుట్టల దగ్గర శివారులో టోల్ గేట్ నిర్మాణం చేయాలని కోరుతున్నాం అని అన్నారు. మా భూములను మా నుండి దూరం చేయొద్దని ఆర్డీవో ని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మారేపల్లి క్రాంతి కుమార్, మాడ రాఘవరెడ్డి, నోముల సుదర్శన్, రాధిక, రజిత, మహేందర్, సాగర్ ,రాణి, మమత,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను ప్రశ్నిస్తే కేసులా?

- నాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు
- బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపి బాల్క సుమన్




ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం తనపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బాల్క సుమన్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14రోజులపాటు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవించిన బాల్క సుమన్ కు జిల్లా కోర్టు బెయిలు మంజూరు చేయడంతో బుధవారం సుమన్ జైలు నుంచి బెయిలుపై బయటకు వచ్చారు. ఆయన రాక కోసం ఎదురు చూస్తున్న బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు బాల్క సుమన్ కు స్వాగతం పలికారు.

వార్త మెయిన్ 3లో

# బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్
- ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ ప్రతినిధి మార్చి 4 (జనం సాక్షి) : ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ లపై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.

వార్త మెయిన్ 3లో

# కండరాల క్షీణిత వ్యాధితో మంచాన పడ్డ పసునూటి బాలకృష్ణ

- రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం
- దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకోలు



**మొగుళ్లపల్లి మార్చి 4 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామానికి చెందిన పసునూటి బాలకృష్ణ గత ఆరు సంవత్సరాల నుండి కండరాల క్షీణిత వ్యాధితో బాధపడుతుండేవాడు. రూ.10 లక్షల వరకు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఖర్చు పెట్టుకున్నప్పటికీ..ఆ వ్యాధి నయం కాకుండా మంచాన పడ్డాడు. దీంతో విధి వక్రీకరించిన ఆ కుటుంబం వీధిన పడ్డట్లయ్యింది. పసునూటి బాలకృష్ణకు భార్య స్రవంతి ఇద్దరు కుమార్తెలు ఐశ్వర్య, విష్ణు ప్రియలున్నారు. రోజువారి కూలి పనులు చేసుకుంటూ..భార్య శిరీష కుటుంబ జీవనాన్ని వెల్లదీస్తుంది. దీనికి తోడు కండరాల క్షీణిత వ్యాధితో మంచాన పడ్డ పసునూటి బాలకృష్ణకు నెలకు రూ. 20వేల వరకు మెడిసిన్ ఖర్చు అవుతుంది. అలాగే అదే వ్యాధితో పసునూటి బాలకృష్ణ సోదరీమణులు బాధపడుతున్నారు. కండరాల క్షీణిత వ్యాధి నుంచి బాధపడుతున్న వీరిని రక్షించేందుకు మానవత్వం కలిగి ఉన్న దాతలు స్పందించి..రెక్కాడితే గానీ డొక్కాడని ఆ నిరుపేదల కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు రావాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఆ కుటుంబాలకు విరాళాలు ఇచ్చి..బాధిత కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చే దాతలు ఫోన్ పే నెంబర్ 8309029249, గూగుల్ పే నెంబర్ 9666321300 లకు విరాళాలు ఇవ్వాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**నిర్మల్ రూరల్, మార్చి4 (జనం సాక్షి) :** కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు,జిల్లా ఎస్పీ జానకి షర్మిల,ఏఎస్పీ సాయికిరణ్,డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే,ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కొమ్మాల జాతరలో ప్రభ బండ్ల కోలాహలం

## అదిరిన బంజారాల నృత్యం

### శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న భక్తులు



**వరంగల్ బ్యూరో, మార్చి 4 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారంవేలాదిమం దిభక్తులుశ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని తమ మొక్కలు చెల్లించుకున్నారు. కొమ్మాల జాతర అంటేనే ప్రభ బండ్లకు ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రభావం లే కాకుండా సాధారణ ప్రజలు కూడా ప్రభ బండ్లను కట్టుకొని వస్తారు. అంతేకాకుండా ఎడ్లబండ్లపై కూడా వస్తారు. కొందరైతే తమ ద్విచక్ర వాహనాలను కూడా ప్రభ బండ్ల లాగా తయారు చేసుకొని భక్తితో రావడం కనిపించింది. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేయడం జరుగుతుంది. ఇక బంజారాలు తలమీద బిందె మీద బిందె పెట్టి నృత్యాలు చేయడం ఆకర్షణగా కనిపించింది. జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ దుకాణాల వద్ద వస్తువులు, తినుబండారాలు, మిఠాయిలు కొంటూ భక్తులు సందడి చేశారు. ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే ఈ జాతరకు వరంగల్ జిల్లా నలుమూలన ఉండే కాకుండా రాష్ట్రం వ్యాప్తంగా కూడా భక్తులు అధికంగా వస్తారు. భక్తులకు ఆలయ నిర్వహణ అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తును భారీగా ఏర్పాటు చేశారు.

# విద్యుత్ అఘాతంతో ఇల్లు దగ్ధం

## ద్విచక్ర వాహనం సహా రూ.2 లక్షల ఆస్తి నష్టం



**రేగొండ,మార్చ్04(జనం సాక్షి):** విద్యుత్ ప్రమాదంతో పూర్తిగా ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది .గ్రామస్తులు ,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోలుదాసరి ఓదెలు వృత్తి రీత్యా చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయం లో తెల్లవారుజామున విద్యుత్ తీగల నుండి ఒక్కసారిగా మంటలు ఏర్పడి ఇల్లంతా వ్యాపించగా ఇళ్ళు పూర్తిగా కాలి బూడిదైంది.ప్రమాదంలో ఒక ద్విచక్ర వాహనం తో పాటు చేపలు పట్టడానికి వాడే సుమారు లక్ష విలువైన వలలు కూలిపోయాయి.నిరుపేద కుటుంబమైన తమను ఆదుకోవాలని బాధితుడు ఓదెలు కన్నీటి పర్యంతమయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామ సర్పంచ్ అజ్మీర రాజేందర్,గ్రామ వార్డ్ సభ్యులు రవి,భద్రయ్య లు బాధితున్ని పరామర్శించి ప్రభుత్వం నుండి రావలసిన సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.

# విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**కేసముద్ర,మార్చి 4 (జనం సాక్షి):**విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.జిల్లావ్యాప్తంగా పాఠశాలలు,కళాశాలలు,వసతి గృహాలలో హెల్త్,ఎడ్యుకేషన్,న్యూట్రిషన్,సానిటేషన్ లపై క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ప్రత్యేక అధికారులు,సంబంధిత సిబ్బంది ముందుకు సాగాలని సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పక్కా డైట్ మెనూ అందిస్తూ మంచి వాతావరణంలో విద్యను కొనసాగిస్తే ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు.సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు.ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, విద్యాసంస్థల నివేదికలను ప్రతిరోజు అందించాలని సూచించారు.కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్,స్పెషల్ అధికారిని పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్,స్థానిక తహసిల్దార్ వివేక్,సంబంధిత అధికారులు ఉన్నారు.



# పత్తిపాక జిల్లా పరిషత్ హై స్కూల్ ను సెమి రెసిడెన్షియల్ గా ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



**శాయంపేట, మార్చి 4 జనం సాక్షి**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా తెలంగాణ సెమి రెసిడెన్షియల్ స్కూల్స్ ఎంపికకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పత్తిపాక జిల్లా పరిషత్ హై స్కూల్ ను సెమి రెసిడెన్షియల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా ఏర్పాటు చేయాలని పత్తిపాక గ్రామ ప్రజలు భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి వినతి పత్రం ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల లోని మండలాలకు యంగ్ ఇండియా డిజిటల్ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్న తరుణంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పత్తిపాక ను కూడా సెమి రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి తెలియజేశారు. పత్తిపాక జిల్లా పరిషత్ హై స్కూల్ కి ఫీడింగ్ విలేజెస్ దాదాపు 10 గ్రామాలు చుట్టూ ఉన్నాయని, విద్యార్థులకు కావలసిన వసతులు ,లైబ్రరీ, విశాలమైన తరగతి గదులు, కావాల్సిన సదుపా యాలు ఉన్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. తప్పకుండా పత్తిపాక జిల్లా పరిషత్ హైస్కూల్ ను సెమి రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి,ఓఆ వలి హైదర్, వైద్యుల వెంకటరాజీ రెడ్డి, నాలికె ప్రతాప్, ఐరబోయిన రాజు, చిట్టి రెడ్డి జంగారెడ్డి, పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి ని అడ్డుకోవడం సరికాదు - తుడుం దెబ్బ



**గంగారం మార్చి 4 (జనం సాక్షి)**ఉమ్మడి కొత్తగూడ, గంగారం మండలం లో అధికంగా పూర్వం నుండి జీవిస్తున్న ఆదివాసీలు ఎన్నో కష్టాలు అనుభవిస్తూ పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులపై ఆధార పడి పిల్లలను పోసించుకుంటూ జీవిస్తున్నారు. గతం లో ఉమ్మడి మండలం లో మౌలిక వసతులు, రోడ్లు సరిగా లేక ఆదివాసీ ప్రజలు ముఖ్యంగా చదువుకునే పిల్లలు, గర్భిణీ స్త్రీ లు, అనారోగ్యం తో ఉన్న వాళ్ళు గూడెం నుండి మండల కేంద్రానికి రావాలంటే వర్షాకాలంలో నరకంలా ఉండేది. ఇటువంటి పరిస్థితిలో ఆదివాసీ గూడాలను అభివృద్ధి చేయాలనీ రోడ్లు వేస్తున్న క్రమంలో కొందరు మీడియా ప్రతినిధులు అడ్డుకోవడన్ని ఆదివాసీ ప్రజలు మరియు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా కండిస్తుంది. ఉమ్మడి కొత్తగూడ మండలం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోవడం లేదు నాటి నుండి నేటి వరకు పాలిస్తున్న పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆదివాసీల అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటికి వైద్య, విద్యా, ఇతర సదుపాయం కొరకు దావఖానకు, పట్టణాలకు చేరుకోవాలి అంటే ఎడ్ల బండ్లు డోలి మోతలే తప్ప సరైన రహదారి సదుపాయాలు లేవు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఉమ్మడి కొత్తగూడ మండలం ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి స్థానిక మంత్రివర్యులు నిరంతరం ఆదివాసుల అభివృద్ధి కొరకు పాటుపడుతుంటే కొందరు కావాలని ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని ఆదివాసి ప్రజానీకం మరియు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఉమ్మడి కొత్తగూడ మండల కేంద్రానికి దాదాపు 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న దుబ్బగూడెం కి స్థానిక మంత్రివర్యులు రహదారి సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్న క్రమంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా అట్టి వ్యవహారంపై తప్పుడు సమాచారంతో బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. ఏజెన్సీ ఏరియాలో ఆదివాసీల తో పాటు నివసిస్తున్న గిరిజనేతరులు ఆదివాసులు మేము అంతా ఒకటే అని బయట చెప్పుకుంటూ అంతర్గతంగా కుళ్ళు కుతంత్రాలు చేసుకుంటూ స్థానికుల అభివృద్ధిని అడ్డుకోవడం సరైనదేనా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలను అర్హులు అయిన ఆదివాసీలకు సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వాలని,ఇటీవల తెలంగాణ రాష్ట్రనీ లో అటవీ శాఖ అధికారులు ఆదివాసీ పోడు సాగు దారులపై దాడులు చేస్తూ ఆదివాసీల అధీనంలో ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న భూములను లక్కోవడం మానుకోవాలి. ఐ టి డి ఏ లను బలోపేతం చేసి 29 శాఖలలో ఉన్న ఖాళీలను నిరుద్యోగులు అయిన ఆదివాసీ యువతీ యువకులతో భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి, పూనెం సందీప్, పెనుక వెంకన్న తుడుందెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, గంగారం (బొట్టు),కంగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును గౌరవించని మంత్రి వివేక్

### క్యాతనపల్లిలో ప్రజాస్వామ్యం ఖూనీ

### లవ్ యు వివేక్

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**రామకృష్ణాపూర్, మార్చి04(జనంసాక్షి):**క్యాతనపల్లిలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజల తీర్పును గౌరవించకుండా ప్రజాస్వామ్యాన్ని మంత్రి వివేక్ ఖూనీ చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆరోపించారు. ఆదిలాబాద్ జైలు నుండి విడుదలై క్యాతనపల్లిలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. యుద్ధ వాతావరణంలో క్యాతనపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ల ప్రమాణస్వీ కారం నిర్వహించడంపై మండిపడ్డారు. అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణలు పార్టీ కార్యకర్త లుగా వాడుకున్నారని, న్యాయబద్ధంగా ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా దుష్ట సంస్కృతికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెజారిటీ కౌన్సిలర్లు బిఆర్ఎస్, సిపిఐ కూటమికి ఉన్నప్పటికి పోలీసులు, ఎన్నికల అధికారులతో చైర్మన్ ఎన్నిక జరగకుండా అధికార బలాన్ని ఉపయోగించడం సిగ్గుచేటన్నారు. 16వ తేదీన జరగాల్సిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికను నాటకీయ పరిణామంగా వాయిదా వేయడం, మరుసటి రోజుకూడా గెలిచిన కూటమి కౌన్సిలర్లను కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుపడి, యుద్ధవాతావరణం సృష్టించి కాంగ్రెస్ నాయకులే దాడికి పాల్పడి, తమపై కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా, కేసులు పెట్టినా భయపడేది లేదంటూ ఐ లవ్ యూ వివేక్ అంటూ బనాయించారు. ప్రజా తీర్పుకు అనుకూలంగానే గెలుపొందిన 14 మంది కూటమి కౌన్సిలర్లలో బిఆర్ఎస్ చైర్మెన్, సిపిఐ వైస్ చైర్మెన్ పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు .అనంతరం ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ కూటమి నాయకులపై అక్రమ కేసులు ఎన్ని పెట్టినప్పటికి భయపడే ప్రసక్తి లేదని, చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులు కూటమి మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐ విచారణ జరిపించాలి!

## ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి. జ్యోతిబసు,




**మరిపెడ మార్చి 4(జనంసాక్షి):** మరిపెడ మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకులంలో జరిగిన ర్యాగింగ్ ఘటనపై సి.బి.ఐ విచారణ జరిపించాలని, ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి. జ్యోతిబసు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రై ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సంఘం ఆధ్వర్యంలోపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!గురుకులంలోస్థానికంగా ప్రిన్సిపాల్ లేకపోవడం మూలంగానే జూనియర్లపై సీనియర్ల విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ,రాష్ట్రవ్యాప్తంగా చాలా గురుకులాల్లో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయనిఅన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గృహంలోవెలుగుచూసిన ర్యాగింగ్ ఘటన పట్ల ఆర్ సి ఓ వెంటనే స్పందించాలని, ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగావ్య వహరించిన పాఠశాల ప్రిన్సిపల్ ను జూనియర్ విద్యార్థులపై దాడి చేసిన ఘటన పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూఏగురుకులంలోనూ సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలను కలెక్టర్ సందర్శించి,విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కార్యదర్శి పెద్దపులి. బాసు, మండల నాయకులు వీర.నాగన్న,విగ్నేష్,మహేష్, నవీన్, ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు

**నెరడిగొండ మార్చి 4 (జనంసాక్షి):** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో 4వ తరగతి లో ప్రవేశానికి ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ 4వ తేదీ మార్చి 2026వరకు కలదు. ఆసక్తి గలవారు మండల లెవల్ సెలక్షన్ కొరకు17వ తేదీ మార్చి 2026వరకు మండల జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల వెంకటరమణ పిడి ని కలిసి పూర్తి వివరాలు తెలుక్కుకోవలని,ఆసక్తి గల విద్యార్థులు 10వ తేదీ సెప్టెంబర్ 2017 నుండి 31ఆగస్టు 2018 మధ్య జన్మించిన వారై ఉండాలని మండల విద్యాధికారి భూమారెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు

# చల్లని త్రాగు నీటి పరికరం విరాళం

**దస్తూరాబాద్, మార్చి 4 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రేవోజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకటనారాయణ తన ఉదారతను చాటుకున్నారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు సుమారు 15 వేల రూపాయల విలువ గల చల్లని త్రాగు నీటి పరికరంను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఎండలు ముదురుతున్న తరుణంలో విద్యార్థుల కు చల్లని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు కలిసి ఉపాధ్యాయులు వెంకటనారాయణను ఘనంగా సన్మానించారు. సొంత నిధులతో విద్యార్థుల సౌకర్యార్థం చల్లటి త్రాగు నీటి పరికరంను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడి సేవా దృక్పథాన్ని గ్రామ పెద్దలు, తోటి ఉపాధ్యాయులు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహేష్. ఉపాధ్యాయులు శోభన్ రవీందర్,మంజుల, మల్లేష్, వీవీ లు సర్పంచ్ కోల మహేష్ .శరత్ రెడ్డి.గోవర్ధన్, సత్తన్న, భీమన్న గ్రామస్థులు ఎస్.ఎం.సి సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇరాన్ పై,అమెరికా ఇజ్రాయిల్ దేశాల దాడిని ఖండించాలి

- దాడులల్లో సామాన్య ప్రజలు మృతి చెందటం బాధాకరం,శాంతిని నెలకొల్పండి
- ఎంసిపిఐ(యు)మానుకోట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న




**గూడూరు,మార్చి 04 (జనంసాక్షి):** ఇరాన్ పై, అమెరికా ఇజ్రాయిల్ దేశాల దాడులను ఖండించాలని ఎంసిపిఐ(యు)మానుకోట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న అన్నారు.గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో ఎంసిపిఐ (యు)ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం కామ్రేడ్ ఈసం రామయ్య అధ్యక్షతన సమావేశం జరిగినది.ఈసమావేశానికి ముఖ్య అతిధిగా కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ గత నాలుగైదు రోజులుగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న దాడులను ఖండించాలని,ఈ దాడుల వలన ఆర్థిక సంక్షోభం ఏర్పడి,పేద ప్రజలు వాడే నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందని, ఆదేశాలలో శాంతిని నెలకొల్పాలని ఎంసి పిఐ (యు)పార్టీ ఆశాభావం వ్యక్తం చేస్తుం దని అన్నారు.అదేవిదంగా ఈ దాడులలో సామా న్య ప్రజలు మృతి చెందటం చాలా బాధాకరమని అయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేద ప్రజలు కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే,వారిని బలవంతంగా ఖాళీ చేయించారని,ఈ బాధిత కుటుంబాలకు వెంటనే ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు కట్టించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత 2025 వానకాలపు పంటలు భారీ వర్షాలు వరదల కారణంగా వేలాది ఎకరాలలో పంట నష్టం జరిగిందని,అధికారులు సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదికలను పంపిన కానీ, నేటివరకు ప్రభుత్వం రైతులకు నష్టపరి హారం అందించలేదని,తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నాగర్ కర్నూల్ జిల్లాలో బీసీ రజక కులానికి చెందిన రెండు నెలల పసిపాప మృతికి కారకులైన బాధ్యులను శిక్షించి,పాప కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్పూర్ పట్టణంలో రెండు రోజులుగా ఎంసీపీఐ(యు) రెండు కమిటీల పేరుతో కొనసాగిన చర్చల అనంతరం ఐక్యంగా విలీనమై ఒకే కమిటీగా ఉండుటకు నిర్ణయించడం జరిగిందని,ఈ వెలుగులో తెలంగాణ రాష్ట్రంలో ఐక్యంగా ఉండి ప్రజా ఉద్యమాలు,పార్టీ నిర్మాణం కొరకు రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశం ఈనెల 12న,వరంగల్ నగరంలో రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయనైనాదని,ఇట్టి ఈసమావేశాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ(యు)పార్టీ మండల కార్యదర్శి బందెల వీరస్వామి, జిల్లా మండల నాయకులు కటకం బుచ్చిరామయ్య, ఈసం వెంకట నర్సు, పాల్గొన్నారు.

## జల్లి తండాలో

# ఘనంగా హోలీ సంబరాలు...!



**చెన్నారావుపేట, మార్చి4 (జనంసాక్షి):** మండలం జల్లి తండాలో బుధవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కుల పెద్దలు వచ్చి కుల పెద్దమనిషి కొర్ర మోహన్ ఇంటికి వచ్చి చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు పూసుకొని మహిళలతో కలిసి హోలీ పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిసింగ్, నరాన్య, కొర్ర మోహన్, శ్రీను, జాత్రు, బాబు, శ్రీను, చత్రు, స్వామి, పాల్గొన్నారు.

# పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దవంగర మర్చి 04 (జనంసాక్షి):** మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలో ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బైన మల్లయ్య చనిపోయినందున వారి పార్థివ దేహాన్నికి పూలమాల వేసి నివళులర్పించి వారి కుమారులు రఘుపతి, రాము లను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు అయిలయ్య, వి.రామచంద్రయ్య శర్మ , వారి వెంట మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్,మండల నాయకు లు శ్రీరాం సుధీర్, మాజీ సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల రమేష్,మాజీ ఉప్ప సర్పంచ్ మేకల శ్రీను,గ్రామ కార్యదర్శి దుంపల సమ్మయ్య,వార్డు సభ్యులు బైన ధర్మపాల్ ఉన్నారు.

# పాఠశాలను ఉన్నతీకరణం చేయాలని వినతి



**దస్తూరాబాద్, మార్చి 4 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రేవోజీపేట గ్రామం లో గల ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నతీకరించడం కోసం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసామని సర్పంచ్ కోలా మహేష్ తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత పాఠశాల ను హైస్కూల్గా ఉన్నతీకరణం చేయడం వల్ల పిల్లలకు చాలా లాభం చేకూరుతుందని, భవిష్యత్తులో స్థానికత కోల్పోయే అవకాశం ఉండదని తెలియపరచడం జరిగిందని ఆయన అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా కల్పించాలని కోరారు. అనంతరం సీఈఓ ని శాలువాతో ఘనంగా సన్మానం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, శరత్ రెడ్డి, వెంకటనారాయణ, విజయ్, పాల్గొన్నారు.

# ప్రేమతో నాన్నకు ఉగాది నంది పురస్కారాలు



**నిర్మల్ బ్యూరో ,(జనంసాక్షి):** కుటుంబ విలువలు, అనుబంధాలు, సామాజిక బాధ్యతల సందేశంతో రూపొందిన లఘు చిత్రం ప్రేమతో నాన్న ఉగాది నంది పురస్కారాలలో మెరిసింది. ఈ చిత్రానికి ఉత్తమ చిత్రం అవార్డు దక్కగా, ఉత్తమ నటుడిగా డాక్టర్ వేణుగోపాలకృష్ణ, ఉత్తమ నటిగా డాక్టర్ సుహాసిని ఎంపికయ్యారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ నటించి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఇప్పటికే మంచి గుర్తింపు లభించింది. తొలి భాగం కూడా పలు పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే. కుటుంబ బంధాలు, తండ్రి?కూతురు అనుబంధం, మానవ సంబంధాల ప్రాధాన్యతను ప్రతిబింబించిన కథాంశం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్గా సేవలందిస్తున్న డాక్టర్ వేణుగోపాలకృష్ణ వైద్య రంగంలోనూ పలు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు అందు కున్నారు. తండ్రి కూతురు అయిన డాక్టర్ వేణుగోపాలకృష్ణ, డాక్టర్ సుహాసిని ఇద్దరూ వైద్యులు కావడం విశేషం. హైదరాబాద్లోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాలు అందజేయనున్నట్లు మెగా ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు తెలిపారు.

## కొమ్మాలకు తరలిన కాంగ్రెస్ ప్రభ బండ్లు...!

### ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, మార్చి4 (జనంసాక్షి):** కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి జాతర సందర్భంగా ఖాదర్ పేట, గొల్లపల్లి, అక్కల్ చెడ, చెన్నారావుపేట, లింగాపురం తదితర గ్రామాల నుండి కాంగ్రెస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ప్రభ బండ్లను ప్రత్యేకంగా తయారు చేశారు. గొల్లపల్లి, ఖాదర్ పేట గ్రామాల లో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ ప్రారంభించారు. అనంతరం ప్రభ బండ్లతో మహిళలు కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేసుకుంటూ కొమ్మాలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, సర్పంచులు భూక్య ఉమమోహన్ నాయక్, మహబ్ సింగ్, భూక్య బుజ్జి సురేష్, గూడ సంధ్యమహేందర్, ధార రంజిత్, మైదం రాకేష్, కంది కృష్ణ చైతన్య రెడ్డి, గుగులోతు నీల బాలు, పురం అనిత రాంబాబు, ఉప సర్పంచ్ చాపల మధు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, ఆవుల రాములు, బొంత శ్రీనివాస్, వనపర్తి శోభన్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్ , మెండె విజేందర్, వల్లాజి మహేందర్, రాధారాపు కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు



**పెంచికల్ పేట్ మర్చి 4,(జనంసాక్షి):** పెంచికల్ పేట్ మండలంలో హోలీ పండగను పురస్కరించుకొని, చిన్న, పెద్ద తేడాలేకుండా, రంగులు ఒకరి కొకరు చల్లుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, హోలీ సంబరాల్లో మునిగిపోయారు. ఈ పండగకు ఒక ప్రత్యేమైనా స్థానం ఉందని, ఇదిమనుషుల మధ్య ప్రేమాభిమానలను, పెంపొందూస్తుందని అన్నారు. ఎల్కపల్లి ప్రధాన చౌరస్తాలో, సర్పంచ్, భక్తు. రాంచందర్, యువకులు, నాయకులు, డీజే పాటలపై నృత్యలు చేశారు. హోలీ వేడుకల్లో ఎలాంటి అవంచనియా సంఘటనలు చోటు చేసుకోకుండా, ఎస్. ఐ. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షించారు.

## కిషోర బాలికలకు పౌష్టికహారం పంపిణీ

**పెంచికల్ పేట్ మర్చి 4,(జనంసాక్షి):** రక్తహీనత లేకుండా ఉండేందుకు , కిషోరా బాలికలు పౌష్టిక విలువలతో కూడిన, పౌష్టికహారం తీసుకోవాలని, సర్పంచ్ భక్తు. రాంచందర్ అన్నారు. మండలంలోని ఎల్కపల్లి అంగన్వాడీ కేంద్రంలో, బుధవారం రోజున, కిషోరా బాలికలకు పౌష్టికహారం పంపిణీ చేశారు . పోషక విలువలు ఉన్న, ఆహారం తీసుకోవడం వల్ల, బాలికలకు రక్త హీనత లేకుండా, ఉంటారని, ఆరోగ్యాంగా ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, బాలికలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

- సెకండియర్ పరీక్ష కేంద్రాల వద్ద కరపత్రాల పంపిణీ



**బెల్లంపల్లి, మార్చ్ 4, (జనంసాక్షి):** ఇంటర్మీడియట్ తర్వాత విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద కరపత్రాలతో బోధన సిబ్బంది ప్రచారం చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కళాశాల అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా 2026 – 27 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం బుధవారం ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద కళాశాల బోధన సిబ్బందిచే అడ్మిషన్ల కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటర్ సెకండియర్ పరీక్ష పూర్తి చేసుకుని పరీక్ష కేంద్రాల బయటకు వచ్చిన విద్యార్థులతో అధ్యాపకులు వివరించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ ఆనర్స్ మూడు సంవత్సరాల కోర్సు, బిఎసి, బిసిఎస్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ ఎకనామిక్స్, బీకాం కంప్యూటర్స్, బీకాం టాక్సేషన్, బీకాం బిఎఫ్ఎస్ఐ, బీఎస్సీ ఎంపీసీ, ఎంపీసీఎస్, బీఎస్సీ బీజెడ్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇక్కడ డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు పీజీలో మూడు కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులకు బెల్లంపల్లి పట్టణంలో వసతి గృహ సదుపాయం కూడా అందుబాటులో ఉందని వివరించారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోబోయే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివరాలకు 9959269975 కి సంప్రదించాలని తెలిపారు.

## మిషన్ భగీరథ... చూడు రోడ్ల వ్యధ



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పనుల కోసం రోడ్లను తవ్వి పైప్ లైన్లు వేశారు. కానీ తవ్విన రోడ్లకు మరమ్మత్తులు చేపట్ట కుండా వదిలేయడంతో ప్రస్తుతం ఆరోడ్లు ప్రమాదకరంగా మారి వాహనదారులకు తిప్పలు పెడుతుంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్, నెన్నెల, బిమిని, కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమం పేరుతో తాగునీటి పైప్ లైన్లు వేశారు. రోడ్లు అడ్డుగా ఉన్నచోట రోడ్లను తవ్వి పైప్ లైన్ వేశారు. రోడ్లు తవ్విన చోట మరమ్మతులకు నిధులు మంజూరైన కొన్ని చోట్ల తూతూమంత్రంగా మాత్రమే రోడ్లకు మరమ్మత్తులు చేసి మిగితా చోట్ల ఎలాంటి పనులు చేయకుండానే నిధులు స్వాహా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మిషన్ భగీరథ సందర్భంగా రోడ్లను తవ్వడంతో అవి ఇప్పుడు పెద్ద గుంతలుగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మిషన్ భగీరథ సందర్భంగా ధ్వంసం అయిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## 108 అంబులెన్స్లో మహిళకు సుఖ ప్రసవం



**తాండూర్, మార్చి 04 (జనంసాక్షి):**మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లిలో తాండూరు మండలం కిష్టంపేటకు చెందిన శాంత(28) అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో బుధవారం రోజున చోటుచేసుకుంది 108 అంబులెన్స్లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ప్రసవం జరిగింది. తాండూరు 108 సిబ్బంది ఈఎంటి శివకుమార్, పైలెట్ తిరుపతి, వైద్యుని సూచన మేరకు అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేయగా ఆడబిడ్డ జన్మించింది. అనంతరం తల్లీబిడ్డలను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

## రాష్ట్ర కార్యదర్శిగా గజ్జి శంకర్ ఎన్నిక



**శాయంపేట, మార్చి 4 (జనంసాక్షి):** శాయంపేట మండలానికి చెందిన గజ్జి శంకర్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గజ్జి శంకర్ మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ సీనన్న, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడి శెట్టి గణేష్, పల్లెబోయిన సారయ్య ,శాయంపేట మండల ప్రెసిడెంట్ రవీందర్ , శ్రీనివాస్ రెడ్డి , సురేష్, రంగు మహేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్న భీమానే.. కుటుంబానికి పెద్ద భరోసా

**దస్తూరాబాద్, మార్చి 4 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బండి గంగన్న అనే వ్యక్తి అనుకోకుండా మృతి చెందడంతో బుధవారం కడం ఎస్బిఐ బ్యాంకు వద్ద ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజనం పతకం ద్వారా మంజూరైనా 2 లక్షల చెక్కును బ్యాంకు మేనేజర్ సంతోష్ బాధిత కుటుంబానికి అందజేసారు. బ్యాంక్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ఖాతాదారులు ప్రతి ఒక్కరు ఎస్బిఐ పాయింట్ లో గాని, బ్యాంకులో గాని ఈ బీమాను పొందవచ్చని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వయసు గలవారు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకంకి అర్హులని ఆయన అన్నారు. సంవత్సరానికి కేవలం 436 కట్టినట్టయితే, కట్టిన వ్యక్తి మరణించినట్లయితే నామినికి రెండు లక్షల రూపాయలు వస్తాయని ఆయన తెలిపారు. ఒకసారి బీమా పొందిన వ్యక్తి కాతలో డబ్బులు ఉంటే చాలు బ్యాంకు వారే రెన్యువల్ చేసుకుంటారు అని తెలిపారు. గంగన్న భార్య అయినా బండి అమృతకు ఈ చెక్కును అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ శంకర్, సీనియర్ అసోసియేట్ గంగాధర్, ఫీల్డ్ ఆఫీసర్ దినాకర్, వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకులు గట్టు సత్యం, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హేమాచలం అభివృద్ధి హామీ పై హర్షం

**హేమాచల క్షేత్రం మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్**



**మంగపేట మార్చి 04 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ యాదగిరిగుట్ట సుప్రసిద్ధి చెందిన స్వయంభు శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రాన్ని మేడారం తరహాలో అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీ పై హర్షం వ్యక్తపరుస్తూ రాష్ట్ర మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్కల చిత్రపటాలకు హేమాచల క్షేత్రం మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ యూత్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈనెల 01 తేదీన హేమాచల క్షేత్రంకు దర్శనార్థమై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ, గ్రామీణ నీటి సరఫరాలశాఖా మంత్రి ధనసరి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు లు హేమాచలానికి రావడం జరిగింది. ఈ తరుణంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి రేవెల్లి మహేష్‌లు ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజ గోపురం, అన్నదాన సత్రము, కళ్యాణ మండపం, ముఖ మండపము, ఆస్కాలేటర్ లిఫ్ట్, రోడ్ల విస్తరణ గురించి మంత్రులకు వివరించగా వెంటనే స్పందించిన మంత్రులు త్వరలోనే వివిధ ప్రతి పాదనను సిద్ధం చేసి మేడారం తరహాలో అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మంత్రుల హామీతో బుధవారం హేమాచల క్షేత్రంపై మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, డైరె క్టర్లు, ఆలయ అర్చకులు, సిబ్బంది కలిసి మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్, డైరెక్ట ర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకోవాలి

**దండు సంజీవరావు జిల్లా ఉద్యాన అధికారి**



**గోవిందరావుపేట (జనంసాక్షి):** రైతాంగం లాభదా యకమైన ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు అన్నారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రాము ఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీ వరావు మాట్లాడుతూ దేశంలో వంట నూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా 13.20 మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతు న్నది సంవత్సరానికి భారతదేశంలో 20059 లక్షల టన్నుల వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది. కావున 67% పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగు మతి సుంకం చెల్లించి తీసుకుంటున్నాము. మన దేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సగం ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాలు కావాలని వంటనూనెల దిగుబడి భారాన్ని తగ్గించడానికి భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుంది. జై శ్రీకాంత్ ఉద్యాన అధికారి ములుగు డివిజన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్క పై 90% రాయితీ అనగా మొక్కకు 20/- రూపాయలు ఎకరానికి 1140/- రూపాయలు (57) మొక్కలు అనగా ఎకరానికి 11600/-మొక్కకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పంట నిర్వ హణకు ఎకరానికి సంవత్సరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ .16,800/-పంట యాజమాన్యం కోసం ఇవ్వడం జరుగుతుంది. డ్రిప్పు పరికరాల కోసం ఎస్సీ ఎస్టీ రైతులకు 100% రాయితీ సన్నా మరియు చిన్న కారు రైతులకు 90% రాయితీ పెద్ద రైతులకు 80% రాయితీ ఇవ్వడం జరుగుతుందని సూచించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో నీటి యాజ మాన్యం ఎరువులు యాజమాన్యం చీడపీడల నివారణ గురించి ,రైతుల సందేహాలు నివృత్తి చేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు 3600 ఎకరాలలో రైలు ఫామ్ మొక్కలు నాటడం జరిగి ంది. దీనిలో 400 ఎకరాలు పంట కోతకు రావ డం జరిగింది. గోవిందరావుపేట మండలంలో 560 ఎకరాల్లో రైతు-2026లు ఆయిల్ ఫామ్ సా గు చేస్తున్నారు. దీనిలో సుమారు 100 ఎకరాలకు పంట కోతకు రావడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.సంజీవ రావు , మండల ఉద్యాన శాఖ అధికారి జె .శ్రీకాం త్ కే ఎన్ బయో సైన్స్ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ ఆయిల్ ఫామ్ కంపెనీ కే ఎన్ బయో సైన్స్ ప్రతినిధులు సురేష్, గ్రామ సర్పంచ్ మేకల రాధా ఉప సర్పంచ్ మధు, ఆత్మ డైరెక్టర్ నరసయ్య గోవిందరావుపేట నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి , రమేష్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో రాణించిన దుంపల్లిగూడెం విద్యార్థులు



**గోవిందరావుపేట మార్చి 04 (జనంసాక్షి):**చోటే కాన్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో దుంపెల్లి గూడెం విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించారు. బుధవారం పాఠశాలలో హెడ్మాస్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ కే తాజుద్దీన్ హాజరై విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులకు 5000 రూపాయల నగదు మరియు ఇన్స్టక్టర్ కు 2000 రూపాయల నగదు అందించి ప్రోత్సహించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ భానోత్ సీతారాం నాయక్ విద్యార్థులు ముందు ముందు గ్రామానికి భరించ మంచి పేరు ప్రతిష్టలు సాధించి పెట్టాలని వారి అభివృద్ధికి ఎనిమిది వేల రూపాయల నగదును అందించారు.ప్రథమ స్థానం పొందిన, శ్రవన సింధు, నూతన, ద్వితీయ స్థానం సాయి ప్రియ, స్వేచ్ఛ, తృతీయ స్థానం, శరణ్య లను ముందు ముందు కరాటే లో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. మండల విద్యాధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరచడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులకు వారికి ఇష్టమైన రీతిలో శిక్షణ ఇస్తే మరింత ప్రతిభ కనబరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, సూది రెడ్డి జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కట్ల జనార్దన్ రెడ్డి, , గ్రామస్తులు, ములుగు జిల్లా, సూర్యషో టో కాన్, కరాటే కోచ్ గొంది మొగిలిగారు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మెనూ ప్రకారం

# పౌష్టికాహారం అందించాలి

**సర్పంచ్ జేరిపోతుల రాజు**



**బచ్చన్నపేట (జనంసాక్షి):** అంగన్వాడి సెంటర్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని బచ్చన్నపేట మండలం ఇటి కాల పల్లి గ్రామ సర్పంచ్ జేరి పోతుల రాజు అన్నారు. బుధవారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో చిన్నపిల్లలకు. గర్భిణీలకు. బాలిం తలకు సరైన సమయంలో ఆహార అందిం చి ఆరోగ్యాన్ని కాపాడవలని అదేవిధంగా సెంటర్లో ఎక్కువమంది పిల్లలను ఉండేలా చూడాలని అన్నారు. ఏసమస్య వచ్చినా దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



**బచ్చన్నపేట మార్చి 4 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని వాణి హైస్కూల్లో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ నిర్వహిం చారు . ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా నటించి విద్యార్థులకు పాటలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధి కారిగా ఎండీ సహేరా, ఉప విద్యాశాఖాధికారిగా యం శ్రీనాథ్, ఎంఈఓ గా కక్కర్ల అక్షయ, ప్రిన్సిపాల్ గా గుంటుపల్లి సాత్విక, కరస్పాండెంట్ గాయం. సాకేత్ వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతిలు ప్రదానం చేయటం జరిగింది. ఇందులో హై స్కూల్ స్థాయిలో మొదటి స్థానము యన్ దీక్షిత ద్వితీయ స్థానంలో బి. దీప్తి మరియు భాషా విభాగములో యస్. నాగదుర్గ ప్రథమ ద్వితీయ ఉప్పలోజు వర్షిత ప్రైమరీ స్థాయిలో పీ. మధుప్రియ ప్రథమ వై. భవ్యశ్రీ ద్వితీయ స్థానం మరియు ఆప్షనల్ విభాగంలో సిహెచ్. ఉపేక్ష ప్రథమ జి. రితిక ద్వితీయ స్థానం అలాగే ప్రీ ప్రైమరీ విభాగం లో ప్రథమ కే. అఖిరానందన్ అలాగే ఏ. శ్రీజ ద్వితీయ స్థానం లో నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమలత గారు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం ద్వారా పిల్లలో నాయకత్వ లక్షణాలు పెంపందమే కాకుండా బాధ్యతాయుత పౌరులుగా తయారు కావటం జరుగుతుందిఅని తెలియచేసారు . ఇందులో న్యాయ నిర్ణేతలుగా బి. పృథ్వీరాజు ఎస్ ఏ ఇంగ్లీష్ జడ్ పి ఎచ్ ఎస్, బచ్చన్నపేట, ఎస్ బాబు, సీ ఎచ్ స్వాతి ఉపాధ్యాయులు వాణి హై స్కూల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి పిల్లల భోదనను ఆసక్తిగా తిలకించారు. అలాగే స్కూల్ ఉపాధ్యాయులు శ్వేత, షారూక్,సంధ్య,సరళ, కావ్య,స్వప్న, అనూష, రజిత, మౌనిక పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు మరమ్మత్తులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి లోని ఎస్సీ కాలనీలోని ప్రమాదకర మూల మలుపుల వద్ద స్థానిక సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి బుధవారం మరమ్మత్తులు పనులు చేయించారు. మూల మలుపులు ప్రమాదకరంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా గ్రామంలోకి స్కూల్ బస్సులు వచ్చి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్యను గ్రామస్థులు సర్పంచి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. రహదారికి ఇరువైపుల మూల మలుపు వద్ద మట్టితో చదును చేయించారు. స్థానిక సర్పంచ్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కారం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎడెల్లి బక్కిరెడ్డి, చుక్క నరేష్ గౌడ్, మొలుగూరి రవి, బండారి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

### నేడు కనుకుంట్ల వంశిస్తులచే

## ఊరేగింపుగా స్వామివారి పాదరక్షలు

**గజవాహన ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు కనుకుంట్ల దేవేందర్ రావు**

**రేగొండ,మార్చి4 (జనంసాక్షి):** రేగొండ మండలం కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా నేడు (గురువారం) జోగయ్యపల్లె గ్రామానికి చెందిన కనుకుంట్ల వంశస్థుల వారసుల గజవాహన ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి గరుడ సేవ,పల్లకి సేవ,పాదరక్షకుల ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవడం జరుగుతుందని కమిటీ నిర్వాహకులు కనుకుంట్ల దేవేందర్ రావు, కనుకుంట్ల లక్ష్మీ నరసింహారావు తెలిపారు. గత రెండు దశాబ్దాల నుంచి కోటంచ ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల జాతరకు ముందు గరుడసేవ,పల్లకి సేవ, పాదరక్షలు జోగేపల్లె గ్రామంలోని కనుకుంట్ల వంశస్తుల ఇంటికి ముందు రోజు సాయంత్రం ఆలయం నుంచి తీసుకెళ్తారు. వారి వంశస్తుల మన ఇంటిలో ప్రత్యేక పూజలు అనంతరం తిరిగి అనంతరం డోలోత్సవం, మంగళ హారతి, ఆరగింపు సేవ, రంగు నీళ్లు చల్లుకోవడం వంటి కార్యక్రమాలతో పాటు కనుకుంట్ల వంశస్తులు ఒకే రకమైన డ్రెస్ కోడ్ ధరించి మేళతాళాలు కోలాటాల మధ్యన వారి ఊరేగింపుగా భక్తులతో వారసులు కనుకుంట్ల దేవేందర్ రావు, సంతోష్ రావు, విజేందర్ రావు, జోగేంద్ర రావు, లక్ష్మీకాంతరావులతో ఉత్సాహముర్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని గజవాహనంపై శ్రీ మహాలక్ష్మి దేవిని వేరువేరుగా మరో గజవాహనంపై భారీ ఊరేగింపుగా ఆలయానికి సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుందని నిర్వాహకులు దేవేందర్ రావుల సోదరులు పేర్కొన్నారు. గజవాహనంపై కనుకుంట్ల వారసులు ఊరేగింపుగా తీసుకొస్తున్న మాత్యమూర్తుల ఊరేగింపుకు భక్తులు పులకరించిపోవడం తోపాటు, యువకుల డాన్సులు, డిజె డాన్సులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

### రాచాపూర్‌లో ఘనంగా హోలీ పండుగ సంబరాలు



**లక్ష్మణ చందా, (జనంసాక్షి):** మండలంలోని రాచాపూర్ గ్రామంలో హోలీ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగగా పిలువబడే హోలీని ఫాల్గుణ మాసంలోని చివరి పౌర్ణమి నాడు జరుపుకుంటారు – ఇది సాధారణంగా మార్చిలో జరుగుతుంది. ఈ పురాతన సంప్రదాయం శీతాకాలం ముగింపును సూచిస్తుంది , చెడుపై మంచి సాధించిన విజయా న్ని గౌరవిస్తుంది . హోలీకి ముందు రాత్రి, ప్రజలు శీతాకాలానికి వీడ్కోలు చెప్పడానికి భోగి మంటలు వెలిగిస్తారు. అనంతరం రంగులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యం, ఉప సర్పంచ్ పోశెట్టి , గ్రామ ప్రజలు, చిన్నలు,పెద్దలు పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

## పసరలో లైన్మెన్ దివాస్ దినోత్సవం



**గోవిందరావుపేట (జనంసాక్షి):** పసర సెక్షన్ పరిధిలో లైన్మెన్ దివాస్ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా డి ఈ నాగేశ్వరరావు ఏడిఈ వేణు గోపాల్ ఏఈదేవ్ సింగ్ సబ్ ఇంజనీర్ అఖిల ఆధ్వర్యంలో ఓమ్ స్టాఫ్ కు సన్మానించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య, సమ్మిరెడ్డి లైన్మెన్లు తిరుపతి, వేణు అసిస్టెంట్ లైన్మెన్లు బిక్షపతి, రాజేష్ ,రంజిత్ ,జూనియర్ లైన్మెన్ కృష్ణ, నవీన్ అన్మాండు కార్మికులు సోమిరెడ్డి, సురేందర్ రెడ్డి, వేణు ఆర్టిజన్ గోపి, బ్రేక్డౌన్ బ్యాచ్,శ్రావణ్ కు శాలువాలతో సన్మానించి అప్రి కేషన్ సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందించారు.

## నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో రాజీనామాల కలకలం






**నిర్మల్ బ్యూరో ,(జనంసాక్షి):** నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చాయి. క్లబ్ నిర్వహణలో పారదర్శకత లోపించిందని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ ఉపాధ్యక్షుడు పూసాల పోశెట్టి (TV9) తన పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు గౌరవ సలహాదారులుగా ఉన్న ధర్మపురి శ్రీనివాస్ స్వామి (రాజ్ న్యూస్), వెంక గారి భూమయ్య (ప్రజా పక్షం), చందుల సాయన్న (ఖబ్ న్యూస్) లు తమ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు లేఖల్లో పేర్కొన్నప్పటికీ, క్లబ్ పనితీరుపై అసంతృప్తే ప్రధాన కారణమని సమాచారం. అయితే, తాము కేవలం పదవులకు మాత్రమే రాజీనామా చేశామని, సాధారణ సభ్యులుగా కొన సాగుతామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ నిబంధనల ప్రకారం నిర్వ హించాల్సిన నెలవారీ సమావేశాలు జరగకపోవడం, నిధుల వినియో గంపై సభ్యులకు సమాచారం అందకపోవడం వంటి అంశాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు వ్యక్తుల ఆధిపత్యం పెరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే నలుగురు కీలక సభ్యులు తప్పు కోవడంతో క్లబ్‌లో సంక్షోభ వాతావరణం నెలకొంది. మరికొందరు సభ్యులు ఇదే దారిలో నడిచే అవకాశమున్నట్లు సమాచారం. జిల్లా పాత్రికేయుల ఐక్యతకు వేదికగా నిలవాల్సిన ప్రెస్ క్లబ్‌లో విభేదాలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోంది. పరిస్థితిని చక్కదిద్దేందుకు నాయ కత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు

### జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**వర్ధన్నపేట, (జనంసాక్షి):** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలం ఇల్లందలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేడుకలు జరిపారు. ఘనంగా కేక్ కటింగ్. వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనంతరం నాయకులందరూ హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని, కే.ఆర్. నాగరాజు గారిని స్వయంగా కలిశారు. శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించి, పూలబొకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్య ంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం, మండల సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్,ల్యాబర్తి ఉపసర్పంచ్ సంకినేని గంగా రాజు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభించిన

### సర్పంచ్ పోరిక సరిత



**ఏటూరునాగారం (జనంసాక్షి):** మండలంలోని కోయగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల పప్కాపూర్ గ్రామంలో సిఆర్ఆర్ నిధుల నుండి 85 లక్షల సిసి డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ పోరిక సరిత ఇట్టి కార్యక్రమం లో ఉపసర్పంచ్ గార గాంధీ, వార్డ్ సభ్యులు ఓజ్జల స్వప్న, పోదేం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ అధ్యక్షు లు ఇరుసవడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, చెన్నూరు బాలరాజు, రామన్న గూడెం సర్పంచ్ గద్దల నవీన్, వావిలాల నర్సింగ రావు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**లక్ష్మణ చందా, (జనంసాక్షి):** మండలంలోని నర్సాపూర్ డబ్ల్యు గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన కయితీ రవీందర్ రెడ్డి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మరణించారు. ఎస్సై శ్రావణి తెలిపిన వివరాల ప్రకారం రవీందర్ రెడ్డి అనుసతను తన మొక్క జొన్న పంటకు అటవీ జంతువులు రాకుండా పొలం చుట్టూ బైండింగ్ వైర్ కరెంటు కనెక్షన్ పెట్టుకున్నాడు, రోజు మాదిరిగానే బుధవారం రోజున అతను తన పొలం దగ్గర వెళ్లగా ప్రమాదవ శాత్తు అదే వైర్ అతని కాళ్ళకి తగిలి అతనికి కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు, అతని భార్య కవిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణి తెలిపారు.

## అంగన్వాడి కేంద్ర నిర్వహణ అభినందనీయం

**58వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల అనిత**



**మంచిర్యాల ప్రతినిధి ,మార్చి 4, (జనంసాక్షి):** మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 58 వ డివిజన్ గో సేవా మండల్ లో గల అంగన్వాడీ కేంద్రం నిర్వహణ అభినందనీయమని 58వ డివిజన్ కార్పొరేటర్ బొట్ల అనిత అన్నారు. బుధవారం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన గర్భవతులకు శ్రీమంతాలు, పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ కార్యక్రమంలో స్త్రీ శిశువు సంక్షేమ శాఖ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆయా మల్లీశ్వరి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం నిర్వహణ సంతృప్తికరంగా ఉందని తెలిపారు. గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, గర్భవతులు సమయానుసారంగా చేసుకోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం 58వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన బొట్ల అనిత ను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీలు, అంగన్వాడి కేంద్రం పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాల పైన అవగాహన

## ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్



**పెద్దవంగర మర్చి 04(జనంసాక్షి)** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామంలో సైబర్ జాగృత దివాస్ లో భాగంగా, పోలీస్ ఆధ్వర్యంలో, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ఓటీపీ ఫ్రాడ్స్ , అనవసరపు లింకులపై క్లిక్ చేయడం, లోన్ ఆప్స్, జాబ్ ఫ్రాడ్స్, ఫేక్ వీడియో కాల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధించిన నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా రోడ్డు బాధ్యతకు సంబంధించి ప్రతి ఒక్కరు కూడా టూవీలర్ ఉపయోగించినప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించడం జరిగింది. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాట్లకు అందరూ ముందుకు రావాలని ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురాములు, ఉప సర్పంచ్ రమేష్, సైదులు, వెంకన్న, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరలో ప్రభల జోరు

## గిర్ని బావిలో పార్టీల బలనిరూపణ

## రాజకీయ ఆధిపత్య కోసం బల ప్రదర్శన



**వరంగల్ ప్రతినిధి, మార్చి 4 (జనం సాక్షి):** భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన కొమ్మాల

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక జాతరలో ప్రభల పోటీ ఈసారి మరింత వేడెక్కింది. జాతరకు రాజకీయ ప్రభ బండ్లు పోటీపడి బల ప్రదర్శనకు పూనుకోగా పోలీసులు శాఖ చక్యంగా ప్రభల ప్రదర్శనను ప్రశాంతంగా నిర్వహించినారు భక్తి ఉత్సాహం, రాజకీయ ఆర్భాటం కలిసి జాతరకు ప్రత్యేక వన్నె తెచ్చాయి. వరంగల్ జిల్లాలోని దుగ్గొండి గీసుకొండ నల్లబెల్లి చెన్నారావుపేట మండలాల నుండి కొమ్మాల జాతరకు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ బిజెపి సిపిఎం పార్టీల రాజకీయ ప్రభ బండ్లను తరలించడం ఆనవాయితీ హోలీ పండుగను పురస్కరించుకొని కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతరకు రాజకీయ పార్టీలు పోటీపడి ప్రభ బండ్లను తరలిస్తారు. హోలీ పండుగ మరునాడు బుధవారం రాజకీయ పార్టీల నాయకులు వివిధ గ్రామాల నుండి పోటీలు పడి గిర్నిబావి సెంటర్ కు ప్రభరణ తరలించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మూకుమ్మడిగా వివిధ గ్రామాల నుండి వందలాదిగా తరలివచ్చిన ప్రభ బండ్లు గిన్నిబావి నుండి లక్ష్మీనరసింహస్వామి జాతర వరకు వరుసలో ఉండి పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ నినాదాలు మధ్య ప్రభ బండ్ల ప్రదర్శన పోటీలు పడి బలనిరూపణలు చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ పలు గ్రామాల నుండి రాజకీయ ప్రభలను తరలించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాచినాపల్లి తొగర్రాయి గ్రామాల నుండి ప్రభలను తరలించి గెలుపు వర్ణంతో ప్రభలు ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా పలు గ్రామాల నుండి సమీప ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆలయ పరిసరాలను నింపేశారు. డప్పుల మోతలు, బాణసంచా శబ్దాలు, వేషధారుల విన్యాసాలతో జాతర ప్రాంగణం పండుగ కాంతులతో కళకళలాడింది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు నృత్యాలు డీజే డ్యాన్సుల మధ్య నినాదాలు చేస్తూ బలనిరూపణకు పూనుకున్నారు. నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి దుగ్గొండి సిఐ సాయి రమణ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర క్రతువును ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీ బందోబస్తు మధ్య పోలీసులు విధులు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన జాతర ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడం గమన హారం. కోమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులు వేలాదిగా తరలిరావడంతో కొమ్మాల పరిసర ప్రాంతాలు భక్తులతో కలకలలాడుతుంది.

## సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి: ఐఎన్ టీయుసీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**
సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐఎన్ టీయుసీ నేతలు అన్నారు. భూపాలపల్లిలోని కేటీకే-5 ఇంక్లైన్ లో బుధవారం ఐఎన్ టీయుసీ పిట్ సెక్రటరీ గట్టు రాజు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఏరియా ఐఎన్ టీయుసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు పసునూటి రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ లు జోగ బుచ్చయ్య, ఎ.రఘుపతి రెడ్డిలు హాజరై మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అనేక సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యానికి జనక్ ప్రసాద్ విన్నవించుకోవడం జరిగిందన్నారు.
సింగరేణి సంస్థ రోజురోజుకు ఆర్థికంగా నష్టాల్లోకి వెళ్తోందని, దీనిపై కార్మిక వర్గం తీవ్ర ఆందోళనలో ఉందని తెలిపారు.
సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో సొంతింటి పథకం, పర్క్స్‌పై ఐటీ మాఫీ, బదిలీల సమస్యలు, హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి అంశాలు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
ప్రత్యేకంగా మెడికల్ బోర్డు గత పది నెలలుగా నిర్వహించకపోవడం కార్మికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని, ఈ అంశంపై ఐఎన్ టీయుసీ కేంద్ర నాయకత్వం జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ నేతృత్వంలో సుమారు 20 మంది కోర్ కమిటీ సభ్యులు గత నాలుగైదు నెలలుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర మంత్రులను కలిసి సమస్యలపై స్పందించాలని కోరడం జరిగిందన్నారు.
కాగా మార్చి నెలాఖరులోగా మెడికల్ బోర్డు నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.
ఈ నెల 8న భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లోని ఐఎన్ టీయుసీ ప్రధాన కార్యాలయంలో జరగనున్న జనరల్ బాడీ మీటింగ్‌కు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.
అదేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో అనేక సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కృష్ణాకాలనీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. అడవి జంతువులు ఇండ్లలోకి రావడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా ఐఎన్ టీయుసీ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గడిపే చక్రపాణి, బ్రాంచ్ నాయకులు రవికిరణ్, యూత్ వింగ్ అధ్యక్షులు రాజు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కె. సంతోష్, కేటీకే-5 ఇంక్లైన్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ గంధం సంతోష్, బండి వెంకటేష్, కేటీకే -5 ఇంక్లైన్ ఐఎన్ టీయుసీ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మేదర శ్రీనివాస్, సింగరేణి బీసీ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మహేందర్, రామ్ కుమార్, సజ్జనపు అశోక్, బండ బాపు, అజీమ్ పాషా, టెంపుల్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల సమస్యలు పరిష్కరించేందుకు కృషి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణి పాఠశాల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ 25వ వార్డులో గల సింగరేణి పాఠశాల కాంపౌండ్ గోడ, ఇతర సమస్యలపై ప్రిన్సిపాల్ ఝాన్సీ వివరించగా, వెంటనే స్పందించిన చైర్మన్ కొమురయ్య బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఎమ్మెల్యే, సింగరేణి జిఎంతో మాట్లాడి అభివృద్ధి చేయిస్తానని తెలియజేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల పరిసరాలను క్షేత్ర స్థాయిలో చైర్మన్ కొమురయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, కౌన్సిలర్ పొనగంటి మేఘన శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సజనపు స్వామి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ ఎం ఈ ఓ శ్రీనివాస్



**పెద్దవంగర మర్చి 04(జనం సాక్షి)** మండలంలోని ప్రైమరీ స్కూల్ ఆర్ ఎం ఎస్ తండా, ఎంపీపీస్ కన్వాయిగూడెం, గంట్లకుంట, పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అకస్మాత్తుగా సందర్శించారు. ఎఫ్ ఎల్ ఎస్ మోక్ టెస్ట్ 3 పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన ఎఫ్ ఎల్ ఎస్ 3 ను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి చదవడం, వ్రాయడం మరియు గణిత నైపుణ్యాలను పరిశీలించారు. పరీక్ష నిర్వహణ విధానం, ప్రశ్నాపత్రాలు మరియు విద్యార్థుల జవాబు పత్రాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలో మూలక చదువు మరియు గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. మౌఖిక పరీక్ష ఫలితాలను విశ్లేషించి బలహీనంగా ఉన్న విద్యార్థులకు ప్రత్యేకంగా రిమీడియల్ బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల చదవు సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిరోజూ చదవు కార్యక్రమాలు, చిన్న పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి విద్యార్థి లక్ష్యిత విద్యా ప్రమాణాలను చేరుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సి ఆర్ పి వేముల సంతోష్ , నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం సీఐ సర్వయ్య

**కురవి, మార్చి 04(జనం సాక్షి):** కురవి పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన కురవి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్ల సమావేశంలో సీఐ సర్వయ్య ప్రధానంగా ప్రసంగించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, నేరాల నియంత్రణలో వాటి పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని సీఐ సర్వయ్య పేర్కొన్నారు. ఏదైనా నేరం జరిగి సీసీ కెమెరాలో నమోదైతే, ఆ దృశ్యాలు న్యాయస్థానంలో బలమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నదని వెల్లడించారు. గ్రామాల్లో భద్రతా వాతావరణాన్ని మెరుగుపరచాలంటే ప్రతి సర్పంచ్ తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఐ సర్వయ్య సూచించారు. ప్రజల సహకారంతో గ్రామాలను మరింత సురక్షిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సై గండ్రాతి సతీష్, జయకుమార్ పాల్గొన్నారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు భద్రతా చర్యల్లో భాగస్వాములమవుతామని హామీ ఇచ్చారు.



# వినియోగదారులకు విద్యుత్ సేవలందించడంలో లైన్‌మెన్‌లల పాత్ర అత్యంత కీలకం

- **మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏఈ సంజయ్**

**మొగుళ్ళపల్లి మార్చి 4 (జనం సాక్షి) :** వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకమని మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏఈ సంజయ్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డీఈ పాపిరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏఈ సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అంకితభావంతో పనిచేస్తున్న లైన్మెన్ లకు జాతీయ లైన్మెన్ దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు, వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సేవలందించేందుకు లైన్మెన్ ల పాత్ర ఎంతో కీలకమని, చలి, ఎండ, వాన కాలాలను లెక్క చేయకుండా.. వినియోగదారులకు నిరంతర విద్యుత్ సేవలందించడమే వారు లక్ష్యంగా పనిచేస్తారన్నారు. అనంతరం లైన్మెన్ లను , ఏఎల్ఎంలను , ఆర్టిజన్ కార్మికులను , అన్ మ్యాన్డ్ కార్మికులను , స్పాట్ బిల్లర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి, లైన్ ఇన్స్పెక్టర్లు గుగులోతు శ్రీనివాస్ నాయక్, దశరథం, లైన్మెన్లు మచ్చ సత్యం, రేణికుంట్ల శ్రీనివాస్, అనిల్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కొమ్మాలకు తరలిన బిఆర్ఎస్ ప్రభ బండ్లు!

- **ప్రారంభించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది...**

చెన్నారావుపేట, మార్చి 4 ( జనం సాక్షి): కొమ్మాల నరసింహస్వామి జాతరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభ బండ్లు తరలివెళ్లాయి. మండలంలోని కోనాపురం, అక్కల్ చెడ, ఈర్య తండా, గొల్లపల్లి, లింగాపురం, కాల్ నాయక్ తండ గ్రామాల నుండి బిఆర్ఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ప్రభ బండ్లను ప్రత్యేకంగా తయారు చేశారు. ఈ ప్రభ బండ్లను కొబ్బరికాయ కొట్టి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, బాదావత్ వీరన్న నాయక్, గూడ మహేందర్, గుజ్జుల బాబురావు, కౌడ గాని రాజవీరు, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పనిముట్ల డిడిలకు ముగుస్తున్న గడువు : ఏవో వేణు యాదవ్

**గంగారం మార్చి 4 (జనం సాక్షి) :** వ్యవసాయ పనిముట్ల డిడిలకు గడువు ముగుస్తోందని ఏవో వేణు యాదవ్ అన్నారు. గంగారం మండలంలోని రైతులతో నిర్వహించిన సమావేశంలో ఏవో వేణు యాదవ్ మాట్లాడుతూ రైతులు 2025 నవంబర్ నెలలో దరఖాస్తు పెట్టుకున్నా చేతిపంపులు, పెట్రోల్ పంపులు, పవర్ వీవిడర్, డిస్క్ ఆరోస్ వివిధ రకాల ట్రాక్టర్ పనిముట్ల కోసం అప్లికేషన్ పెట్టుకున్న రైతులు వారి యొక్క డీడీలు తీయడానికి చివరి తేదీ 6/03/2026 అని, డిడి తీసిన రైతులు గంగారంలోని రైతు వేదిక లో ఇవ్వాలని సకాలంలో డి డిలు తీసి రైతులు లబ్ది పొందగలరు అని తెలిపారు.

## ఎడ్ల పల్లిలో నర్సరీ పనులు ప్రారంభం

**సర్పంచ్ జంగిడి శ్రీనివాస్**



మల్హార్, మార్చి4 (జనం సాక్షి) : మండల పరది లోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ నూతన నర్సరీ పనులను గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ప్రారంభంచడం జరిగింది. ఇట్టి నర్సరీ నందు పండ్ల మొక్కలు, పూల మొక్కలు,రైతులకు ఉపయోగ పడే మొక్కలు పెంచనున్నట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లపుడు నేను ముందు ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చెపడుతా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, మరియు కారోబార్ గ్రామ ప్రజలు,ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు హాజరు కావడం జరిగింది.

## కోనాపురం, నక్కలగుట్ట జాతరలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**జాతరలో ఆకట్టుకున్న ప్రభ బండ్లు...**



చెన్నారావుపేట, మార్చి 4 ( జనం సాక్షి): మండలంలోని కోనాపురం గ్రామంలో ఊరగుట్టపై ఉన్న లక్ష్మీ నరసింహ స్వామికి, 16 చింతల తండ గ్రామంలో నక్కలగుట్ట గుట్టపై ఉన్న నరసింహ స్వామికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. హోలీ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని కోనాపురం, 16 చింతల తండా గ్రామాలలో జాతరలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు కసిఔజ్జుల శివకృష్ణ చార్యులు, నాంపల్లి శ్రీనివాస్ లు ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామాలలోని ప్రజలు చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు ఎడ్లబండ్లు, ప్రభ బండ్లు, ఇతర వాహనాలపై డప్పు చప్పుళ్ల నడుమ నృత్యాలు చేసుకుంటూ జాతరలకు పెద్ద ఎత్తున తరలివచ్చి గుట్టలపై ఉన్న స్వామివార్లకు కోరిన కోర్కెలు తీర్చాలంటూ తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గ్రామాలోని గుట్టలపై సందడి వాతావరణం నెలకొంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల ఆధ్వర్యంలో కట్టిన ప్రభ బండ్లు పలువురిని ఆకట్టుకున్నాయి. లావుడియా సుమన్ బైక్ పై తీసుకువచ్చిన ప్రభ పలువురిని ఆకర్షించింది. చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట శివానంద్ కోనాపురం జాతరలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావులు పాల్గొని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మైదం రాకేష్, బానోతు విక్రమ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, గుజ్జుల బాబురావు, మాజీ ఎంపిటిసిలు ఆవుల రాములు, గూడ మహేందర్, గౌడగాని రాజవీరు, బానోతు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేసిన ఉపసర్పంచ్ ప్రేమ్ చంద్

**ఆత్మకూరు, ఫిబ్రవరి 4 (జనం సాక్షి):** మండలం నీరుకుళ్ళ గ్రామలో అంగన్వాడి కేంద్రాన్ని ఉపసర్పంచ్ ప్రేమ్ చంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, హాజరు పట్టికలు, భోజన నాణ్యత, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సక్రమంగా అందాలనే ఉద్దేశంతో తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.



## ఎక్సైజ్ శాఖఆధ్వర్యంలో వాహనాలవేలంపాట

**మహదేవపూర్: మార్చి 4 (జనం సాక్షి) .** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రొబిషన్ ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఫ్రోహిబిషన్ ఎక్సైజ్ కాటారం పరిధిలో పలు కేసుల్లో స్వాధీనం పరుచుకున్న వాహనాలను ఈనెల 5 గురువారం రోజున వేలంపాట నిర్వహించబడునని వేలం పాటలో ఆసక్తి గలవారు పాల్గొన వచ్చునని కాటారం ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ బాదవత్ కిష్టయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు. వాహనాలవేలం పాట ఈనెల 5 గురువారం ఉదయం 11 గంటలకు ప్రొబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ భూపాల్ పల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని వాహనాల వేలం పాటలో పాల్గొనేవారు ధరవత్తుగా 50% సొమ్మును ముందస్తుగా చెల్లించి మిగిలిన సొమ్మును వాహనం పొందిన తర్వాత అదే రోజు వెంటనే చెల్లించాల్సి ఉంటుందని వేలం పాటలో వాహనము దక్కించుకున్న వ్యక్తులు జీఎస్టీ ని కూడా చెల్లించవలసి ఉంటుందని ఎక్సైజ్ శాఖ అధికారి తెలిపారు.

## దోమల నివారణకు ఫాగింగ్

**సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్**

**ఆత్మకూర్, ఫిబ్రవరి 4(జనం సాక్షి):** గ్రామంలో దోమలను నివారించేందుకు ఫాగింగ్ చేయడం ఎంత ముఖ్యమని సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ మిషన్ గ్రామ సర్పంచ్ స్థానిక ప్రజా ప్రతినిధులతో నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు దోమల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని రోగాల బారిన పడుతున్నారని తెలుసుకొని ఫాగింగ్ మిషన్ తెప్పించినట్లు తెలిపారు. ఈ మిషన్ ఔషధాన్ని పొగ రూపంలో పిచికారి చేసి దోమలను నశింప చేస్తుందని తెలిపారు. మలేరియా, డెంగరీర్యీ వంటి వ్యాధులను నివారించడానికి ఫాగింగ్ ఎంతోఉపయోగకరమని తెలిపారు.

